# దొంగను పట్టించిన సీసీ కెమెరా..

- ఇళ్లల్లోకి చొరబడుతుండడం చూసి అలర్ట్ అయిన కాలనీవాసులు
- అనుమానితుడిని పట్టుకొని బంధించిన వైనం
- విచారిస్తున్న పోలీసులు

వేములవాడ పట్టణంలోని మోచీ వీధిలో ఒక ఇంటి డోర్ తెరుస్తున్న అనుమానితుడు

కాలనీవాసులు స్తంభానికి కట్టేసిన నిందితుడు

వేములవాడ, జనవరి 29: వేములవాడకు వచ్చి మూడిళ్లు కాజేసి వెళ్దామనుకున్న దొంగను సీసీ కెమెరా పట్టించింది. వేములవాడ పట్టణంలోని మోచీ వీధిలో బుధవారం తెల్లవారుజామున దొంగతనం కోసం వచ్చిన ఓ అనుమానితుడు ముందుగా రెండు ఇళ్లల్లో చొరబడ్డాడు. అక్కడి నుంచి మూడో ఇంటికి కూడా వెళ్లి పైఅంతస్తులోని ఇంటిలో అందిన కాడికి కాజేశాడు. అయితే ఒక్కసారిగా గోడదూకుతున్న శబ్దం రావడంతో ఇంటి యజమానులు లేచి అనుమానం వచ్చి సీసీ కెమెరాలు పరిశీలించారు. ఇంకేముంది అందులో అనుమానితుడి వ్యవహారం మొత్తం రికార్డు అయింది. ఇక వెంటనే పక్కనే ఉన్న ఇంటిలోకి దూకడంతో వారికి ఫోన్ చేసి మీ ఇంటికి దొంగ వచ్చాడు అప్రమత్తం కండి అని సమాచారం ఇచ్చారు. వెంటనే వాళ్లు తేరుకొని చుట్టుపక్కల వారిని లేపడంతో సదరు అనుమానితుడిని పట్టుకొని బంధించి పోలీసులకు అప్పగించారు. సీసీ కెమెరా ఉందని తెలిసి సదరు అనుమానితుడు ముఖంపై టవల్ వేసుకొని కవర్ చేద్దామని అనుకున్నాడు. వేరే కెమెరాలో రికార్డు అయిన దృశ్యాల ద్వారా సదరు అనుమానాన్ని పట్టుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. అయితే కొంత నగదుతోపాటు వెండిని కూడా చోరీ చేయగా ప్రస్తుతం వేములవాడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమే పట్టణ సీఐ వీరప్ర ప్రసాద్‌ను వివరణ కోరగా సదరు అనుమానితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, ఇతనిపై పాత కేసులు ఉన్నందున పూర్తి విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

కోనరావుపేట, జనవరి 29: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేదికలో ఉపాధి హామీ పనులు జరిగిన తీరును, అవకతవకలను చర్చించనున్నట్లు తెలిపారు. ప్రజలు హాజరు కావాలని సూచించారు.


**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మొహ్మద్ షాదుల్ S/o. మొహ్మద్ ఇమామ్‌షా R/o. గ్రామం తడగొండ మం॥బోయినపల్లి, జిల్లా రాజన్న సిరిసిల్ల గారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని కోనాయిపల్లిలో సర్వేనెం.132, ప్లాటు నెం.95, విస్తీర్ణం: 200 చ.గ.లో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని 1) సోమ సందీప్ S/o. భిక్షపతి R/o. వేములవాడ 2) దోనె ధీరజ్ S/o. మల్లేశ్ R/o. రహమత్‌నగర్, హైదరాబాద్ గార్ల నుండి ఖరీదు చేయుటకు లోను నిమిత్తం CANFIN HOMES LTD కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ అమ్మకం దారులు ఇట్టి ఇంటి ప్లాటును కటకం@ కట్కం పద్మ W/o. సంజీవ్ R/o. బండపల్లి , చందుర్తి రాజన్న సిరిసిల్ల జిల్లా గారి నుండి రిజిస్ట్రర్డ్ సేలడీడ్ నెం. 6162/2024 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్ట్రర్ సేలడీడ్ నెం. 1870/1999 మరియు రిజిస్ట్రర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం GPA డీడ్ నెం. 517/2010 గలవి పోయినవని అమ్మకం దారులు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజులపైన లేదా పై ప్రాపర్టీ పైన ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో కేపిటిన్ హోమ్స్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.


## బెదిరింపులకు పాల్పడిన ఇద్దరిపై కేసు

తెలంగాణ చౌక్, జనవరి 29: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై, వారి వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూ బెదరింపులకు పాల్పడిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను టిప్పర్ ద్వారా చంద్రమౌళి అనే వ్యక్తి తరలిస్తున్న నేపథ్యంలో ఓ పత్రిక విలేకరి గుండవేణి దేవరాజు అనే వ్యక్తి ఫొటోలు, వీడియోలు రికార్డు చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో చంద్రమౌళి అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి దేవరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు, దేవరాజును ఫొటోలు, వీడియోలు డిలీట్ చేయకుంటే చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదు చేయగా చంద్రమౌళి, అతని స్నేహితులపై కేసు నమోదు చేసి లారీ, కారును సీజ్ చేసినట్లు వెల్లడించారు. దేవరాజు ఫొటోలు, వీడియోలు తీసి డబ్బులు డిమాండ్ చేసినట్లు చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చంద్రమౌళి, దేవరాజు ఇద్దరిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఒకరిపై..

తెలంగాణ చౌక్, జనవరి 29: అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కట్టెల లోడ్‌తో కోనరావుపేట వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్‌ను చంద్రపేట వద్ద ఆపి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఓ పత్రిక విలేకరి సుదర్శన్‌పై పట్టణానికి చెందిన వొడ్నాల విక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## శివలింగాన్ని ఎత్తుకెళ్లిన దుండగులు

వేములవాడ రూరల్, జనవరి 29: వేములవాడ అర్బన్ మండలం అనుపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ప్రతిష్ఠించిన శివలింగాన్ని దుండగులు దొంగిలించారు. మాఘ అమావాస్య రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేద్దామని వెళ్లగా అక్కడ శివలింగం అపహరణకు గురైనట్లు భక్తులు గుర్తించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేశ్ కోరారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

**వాస్తు చూడబడును**

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర॥ M. రాజేష్, సెల్ : 9502438614

NTK-00000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189


# కొనసాగుతున్న కక్షసాధింపు చర్యలు?

- ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించలేదని బార్ అండ్ రెస్టారెంట్ సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్
- సీజ్ చేసే అధికారం కమిషనర్‌కు లేదన్న ఎక్సైజ్ సీఐ
- నోటీస్ ఇవ్వకుండా ఎలా సీజ్ చేస్తారని ప్రశ్నించిన చక్రపాణి

**సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయా..? అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారా..? అంటే అవుననే తెలుస్తున్నది! జిల్లా కేంద్రంలోని చిత్ర బార్ అండ్ రెస్టారెంట్‌ను మున్సిపల్ కమిషనర్ సీజ్ చేసినతీరు అందుకు బలం చేకూరుస్తున్నది. నిజానికి బార్‌ను సీజ్‌చేసే అధికారం మున్సిపల్ కమిషనర్‌కు లేదని తెలుస్తున్నా.. చట్టాన్ని అతిక్రమించి సీజ్ చేయడం విమర్శలకు తావిస్తున్నది. అంతేకాదు ట్రేడ్ లైసెన్స్ విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించలేదని, ఫీజు చెల్లించే సమయం ఉన్నదని, కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా సీజ్ చేయడం ఏంటని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చక్రపాణి ఆగ్రహించారు. ఎటువంటి స్పష్టత ఇవ్వకుండా తన బార్‌ను సీజ్ చేశారని, ఇది కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమన్నారు.**

కమిషనర్ కారు ఎదుట బైఠాయించిన బార్ నిర్వాహకులు, సిబ్బంది

సిరిసిల్ల టౌన్, జనవరి 29: బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణికి సంబంధించిన చిత్ర బార్ అండ్ రెస్టారెంట్‌ను బుధవారం మధ్యాహ్నం 3గంటలకు మున్సిపల్ కమిషనర్ లావణ్య సీజ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న చక్రపాణి బార్ వద్దకు చేరుకున్నారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించే గడువు మార్చి 31వరకు గడువు ఉందని, ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా బార్‌ను సీజ్ చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్‌గా బార్‌ను సీజ్ చేసే అధికారం మీకు ఎక్కడ ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు సీజ్ చేసే అధికారం మీకుంటే మీడియా ముందు చెప్పాలన్నారు. వ్యక్తిగత కక్షలతో ఇటువంటి చర్యలకు పాల్పడితే తాను కోర్టును ఆశ్రయిస్తానని, కలెక్టర్, కమిషనరే బాధ్యులవుతారని హెచ్చరించారు. అయినా స్పష్టత ఇవ్వకుండా కమిషనర్ వెళ్తుండగా, బార్ సిబ్బంది ఆమె వాహనం ఎదుట బైఠాయించారు. ఒకవేళ ట్రేడ్ లైసెన్స్ ఫీజు బకాయి ఉంటే వెంటనే చెల్లిస్తామంటూ చక్రపాణి చెప్పగా.. ఆన్‌లైన్‌లో మాత్రమే తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. దీంతో అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించారు. బార్‌ను ఓపెన్ చేయాలని కోరగా.. కార్యాలయానికి వస్తే రసీదు ఇస్తామని కమిషనర్ చెప్పారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ కృష్ణ అక్కడికి చేరుకుని ఆఫీస్‌కు వెళ్లి రసీదు తీసుకోవాలని సూచించారు. ఫీజు చెల్లించిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినా సాయంత్రం వరకు కమిషనర్ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని చక్రపాణి మండిపడ్డారు. కేవలం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అనుచరుడిగా ఉన్న తనపై కక్ష తీర్చుకునేందుకే బార్‌ను సీజ్ చేశారని ఆరోపించారు.

### కమిషనర్‌కు అధికారం లేదు : ఎక్స్‌జ్ సీఐ

కమిషనర్ సీజ్ చేసిన వ్యవహారాన్ని కమిషనర్ ముందే ఎక్సైజ్ సీఐ దృష్టికి ఫోన్ ద్వారా చక్రపాణి (లౌడ్ స్పీకర్ ఆన్ చేసి) తీసుకెళ్లారు. బార్‌ను సీజ్ చేసే అధికారం కమిషనర్‌కు ఉందా అంటూ వివరాలు అడగగా, లేదంటూ సీఐ స్పష్టత ఇచ్చారు. ఈ విషయాన్ని కమిషనర్ విన్నా కూడా స్పందించలేదు. నిజానికి మార్చి వరకు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించే అవకాశం ఉన్నదని, కమిషనర్ బార్‌ను సీజ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని, ఫీజు చెల్లించినా సీల్ తొలగించకుండా కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని చక్రపాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కక్ష సాధింపు చర్యల్లో భాగమే : చక్రపాణి

ట్రేడ్ లైసెన్స్ ఫీజు మార్చి వరకు చెల్లించవచ్చని, ఒకవేళ అప్పటి వరకు కూడా నేను చెల్లించకపోతే చర్యలు తీసుకుంటే స్వాగతించే వాళ్లమని జిందం చక్రపాణి చెప్పారు. కానీ, ఫైన్‌తో ఫీజు చెల్లించడానికి ఆస్కారం ఉండడంతో అసలు సీజ్ చేసే అధికారం లేని కమిషనర్ వచ్చి బార్‌ను సీజ్ చేయడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఫీజు చెల్లించినా సీల్ తొలగించకుండా కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కక్షసాధింపు చర్యలకు భయపడే ప్రసక్తే లేదని, అవసరమైతే కోర్టులను ఆశ్రయించి తగిన న్యాయం పొందుతామని, ఈ విషయంలో అధికారులెవరున్నా బాధ్యులు కాక తప్పదని హెచ్చరించారు.

బార్‌ను సీజ్ చేస్తున్న కమిషనర్ లావణ్య

## సోలాపూర్, పండరీపూర్ రైళ్లను సిద్ధిపేట వరకు పొడిగించాలి

రాజన్న సిరిసిల్ల, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్- విజయపుర, నిజామాబాద్-పండరీపూర్‌లకు నడుస్తున్న రైళ్లను సిద్దిపేట వరకు పొడిగించాలని కోరుతూ స్థానిక బీజేపీ నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, నాయకులు ఎర్రం విజయ్ బుధవారం కేంద్ర మంత్రితో ఫోన్‌లో మాట్లాడారు. వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు. ఈసందర్భంగా వారు వివరాలను వెల్లడించారు. ఫిబ్రవరి 1న రైల్వే బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని, జిల్లా వాసుల ఆకాంక్ష నెరవేర్చాలని కోరామని, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైను పూర్తయితే భవిష్యత్తులో కరీంనగర్ వరకు పొగించే అవకాశం ఉంటుందని మంత్రికి వివరించినట్లు తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ, జనవరి 29: వేములవాడలో మహాశివరాత్రి జాతర, తిప్పాపూర్ ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపులో భాగం గా గురువారం వేములవాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని సెస్ ఏఈ సిద్ధార్థ బుధవారం ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి వీధి, అంబేద్కర్ నగర్, ఉప్పుగడ్డ వీధి, సుబ్రహ్మణ్యంనగర్, రెండో బైపాస్, సుభాష్‌నగర్, తిప్పాపూర్ పరిసర ప్రాంతాల్లో గృహ, వ్యవసాయ విద్యుత్ సరఫరాకు ఉద యం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వర కు అంతరాయం ఏర్పడనుందన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

కోనరావుపేట, జనవరి 29: మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన బైరగోని ఎల్లయ్యగౌడ్ కుల వృత్తిలో భాగం గా రోజువారీగా కల్లు గీసేందుకు వెళ్లాడు. తా టిచెట్టు పైకెక్కి కల్లు గీస్తుండగా నడుముకు ఉన్న మోక జారీ కింద పాడిపోయాడు. దీంతో ఎల్లయ్యకు తీవ్రగాయాలు కాగా, గమనించిన స్థానికులు హుటాహుటిన వేములవాడలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఎల్లయ్య ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# సెస్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

- అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

రాజన్న సిరిసిల్ల, జనవరి 29 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ (సెస్) పరిధిలోని వినియోగదారులందరికీ మెరుగైన సేవలందించాలని చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి సిరిసిల్ల సెస్, చేనేత జౌళిశాఖ అధికారులతో సిరిసిల్ల జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి సమీక్షించారు. వచ్చే వేసవి కాలం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయం, పవర్‌లూం పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25హెచ్‌పీల వరకు 50శాతం విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని సెస్ అధికారులను ఆదేశించారు. మరమగ్గాల సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. సమావేశంలో చేనేత జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యార్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందర్‌రావు, సహకారశాఖ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాషా, సెస్ అధికారులు పాల్గొన్నారు.

# పులి జాడ కోసం అధికారుల అన్వేషణ

- రెండు రోజుల నుంచి మూడు బృందాలుగా గాలింపు
- 8 మంది సిబ్బందితో బేస్ క్యాంప్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

పులి కోసం అన్వేషిస్తున్న అధికారులు

వేములవాడ, జనవరి 29(బోయినపల్లి): బోయినపల్లి మండలంలోని మల్కాపూర్ అటవీ ప్రాంతంలో పులి జాడ కోసం అటవీ శాఖాధికారులు రెండు రోజులుగా అన్వేషిస్తున్నారు. శ్రీనివాస్ అనే రైతు తనకు పులి కనిపించిందని మంగళవారం చెప్పడంతో వేములవాడ రేంజ్ అటవీ శాఖాధికారి ఖలీలొద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అన్వేషణ చర్యలు చేపట్టారు. బుధవారం మల్కాపూర్, అనంత పల్లి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలోని గుట్టలను వేములవాడ, కొడిమ్యాల అటవీ శాఖాధికారులు మూడు బృందాలుగా ఏర్పడి పులి జాడ కోసం పరిశీలించారు. అటవీ ప్రాంతంలో ఎక్కువగా చెట్ల ఆకులు రాలి ఉండడంతో దాని అడుగులు గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మరోవైపు పులి ఈ ప్రాంతంలో సంచరించినట్లుగా ఎక్కడ కూడా ఆనవాళ్లు కనిపించడం లేదని ఫారెస్ట్ రేంజ్ అధికారి ఖలీలొద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లా కోడిమ్యాల ప్రాంతంలో పులి సంచరించినట్లుగా ఇప్పటికే తేలినందున అప్రమత్తం చేశామన్నారు. ఉదయం 10 గంటతరువాతనే ప్రజలు వ్యవసాయ పనులకు గుమిగూడి గుంపులుగా వెళ్లాలని చెప్పారు. సాయంత్రం 4గంటల లోపు తిరిగి రావాలని సూచించినట్లు తెలిపారు. మేకలు, పశువులను అడవిలోకి మేపడానికి తీసుకువెళ్ల వద్దని హెచ్చరికలు జారీ చేస్తూ బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎనిమిది మంది సిబ్బందితో ప్రత్యేక బేస్ క్యాంపును కూడా ఏర్పాటు చేశామని అటవీ శాఖాధికారి పేర్కొన్నారు. ఇక్కడ అటవీ శాఖ అధికారులు అఫ్జల్ హుస్సేన్, అభిషేక్‌రావు, అనితతో పాటు తదితరులున్నారు.

బోయినపల్లి మండలం మల్కాపూర్-అనంతపల్లి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో పులి ఆనవాళ్ల కోసం పరిశీలిస్తున్న అధికారులు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

దేగావత్ తండాలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, జనవరి 29: మండలంలోని దేగావత్ తండా గ్రామంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన మూడు చెక్కులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి మాట్లాడుతూ, సీఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరమన్నారు. ఈ సందర్భంగా రూ.94 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించామన్నారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంగిలాల్, నాయిని రాజేశం, దయ్యాల కమలాకర్, గజన్‌లాల్, గుగులోత్ మోహన్, చెప్యాల గణేశ్, భూమా నాయక్, రాజు, గ్రామస్తులున్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి

రుద్రంగిలో కిరాణం షాపు యజమానికి ట్రేడ్ లైసెన్స్ రిసిప్ట్ అందజేస్తున్న ఎంపీవో

రుద్రంగి, జనవరి 29: మండల కేంద్రంలోని కిరాణా షాపులు, క్లాత్ మర్చంట్, వ్యాపార నిర్వాహకులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్స్ తీసుకున్నవారు రెన్యూవల్ చేసుకోవాలని ఎంపీవో సుధాకర్ సూచించారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో కిరాణా షాపులు, క్లాత్ మర్చంట్‌లు, వ్యాపార నిర్వాహకులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్‌పై పంచాయతీ సిబ్బందితో కలిసి ఎంపీవో సుధాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వ్యాపారి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులతో వీధి దీపాలు మరమ్మతులు, పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా గ్రామ పంచాయతీకి పన్నులు చెల్లించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇక్కడ కార్యదర్శి రాందాస్, పంచాయతీ సిబ్బంది, కిరాణం షాపు, వ్యాపారాల నిర్వాహకులున్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

- ఎనిమిది మంబిపై కేసు
- 400 లీటర్ల బెల్లం పానకం, ఏడు లీటర్ల నాటుసారా ధ్వంసం

కోనరావుపేట, జనవరి 29: మండలంలోని నిమ్మపల్లి, దేవునితండా, వట్టిమల్ల, బావుసాయిపేట, కమ్మరిపేట తండాల్లో నాటుసారా స్థావరాలపై ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో ముగ్గురిపై కేసు నమోదు చేసి ఎనిమిది మందిని బైండోవర్ చేయడంతోపాటు 400లీటర్ల బెల్లం పానకం, ఏడు లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సీఐ మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గుడుంబాను విక్రయించినా, తయారు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటుసారాను విక్రయించకుండా మరో ఉపాధిని చూసుకోవాలని సూచించారు. ఇక్కడ డీఎఫ్ ఎస్ఐ శైలజ, సిరిసిల్ల ఎక్సైజ్ సీఐ ప్రణీత్ తదితరులున్నారు.

ఊరుతండాలో బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ పోలీసులు

## భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు

వేములవాడ, జనవరి 29(బోయినపల్లి): భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు. ఫిబ్రవరి 21న జరుగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ కరపత్రాన్ని ఆయన బుధవారం మండలంలోని కొదురుపాక, కొత్తపేట, వెంకట్రావు పల్లె సుతారి సంఘాలతో సమావేశమై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు ప్రభుత్వం ఐదువేల రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్మిక లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి వివాహానికి రూ.50 వేలు, సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద బీమా రూ.10 లక్షలు అందుతాయని చెప్పారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ కార్మిక కార్డులను పొందాలన్నారు. ఫిబ్రవరి 21న వేములవాడలో జరిగే భవన నిర్మాణ కార్మిక జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజయ్య, సుద్దాల రాములు, వెంకటేశం తదితరులున్నారు.

## ట్రాక్టర్ యజమానుల దినోత్సవం నిర్వహించాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి 29: వ్యవసాయ పనులకు ట్రాక్టర్ల వినియోగం ఎంత అవసరముందో తెలియజెప్పేందుకు ప్రతియేటా నవంబర్ 6న ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవాన్ని నిర్వహించాలని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాడి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గొల్లపల్లిలో గాలన్‌గుట హనుమాన్ ఆలయంలో జరిపే మాఘమాస జాతరోత్సవాలకు ట్రాక్టర్లను అందంగా ముస్తాబు చేసి ర్యాలీ తీసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గతేడాది 6/11ను గొల్లపల్లిలో జరిపినందుకు సంఘం ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఇక్కడ ట్రాక్టర్ యజమానుల సంఘం మండలాధ్యక్